విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 24, జూలై 2023

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఛలో విజయవాడ

విశాలాంధ్ర – నంద్యాల : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు పిలుపునిచ్చారు.నంద్యాల సీపీఐ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) జిల్లా జనరల్ బాడీ సమావేశం అబ్బాస్ అధ్యక్షతన జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుబ్బారాయుడు, ఏఐటీయుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య,జిల్లా అధ్యక్షుడు రఘురాంమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బ రాయుడు మాట్లాడుతూ ఆప్కాస్‌లో విలీనం చేసిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న రాయితీలన్నీ ఆప్కాస్ వర్కర్స్‌కు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కొరత తీర్చాలని, ఆప్కాస్‌లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మి కుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తదితర అంశాల గురించి చర్చించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయ లకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్మికులు ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివబాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, నంద్యాల సిటీ యూనియన్ సెక్రటరీ డి.శ్రీనివాసులు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి, ప్రతాప్, బీసన్న, హరికృష్ణతో పాటు జిల్లా నలుమూలల నుండి కార్మికులు పాల్గొన్నారు.

పేదలకు తక్కువ ధరకు టమోటాలు ప్రభుత్వం అందించాలి

విశాలాంధ్ర – బనగానపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ఆకాశని అంటుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తగ్గించే విధంగా ఆలోచన చేయటం లేదని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలి ంగ రాముడు విమర్శించారు. టమోటా లేనిదే కూరలు రుచించవని టమోటా ధరలు కొండెక్కుతున్న విషయం తెలుసుకొని కొంతమంది పక్క నియోజవర్గంలో ఎమ్మెల్యేలు 50రూపాయలు చొప్పున మార్కెట్లలో విక్రయిస్తున్నారు. కానీ బనగానపల్లెలో మాత్రం మార్కెట్ యాజ మాన్యాలు కానీ మన శాసన సభ్యులు కానీ టమోటాలు విక్రయించ లేదని నిరుపేదలు విచారణ చెందుతున్నారు. పేదలకు ఆధార్ కార్డు పైన రెండు కేజీలు టమోటా పండ్లు తక్కువ ధరకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెద్ద మున్నయ్య పాల్గొన్నారు.

నాడు కళకళ... నేడు వెలవెల

విశాలాంధ్ర – డోన్ రూరల్ : ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించి ఎంతో మందికి సేవలందించిన పాత మున్సిపల్ కార్యాలయం నేడు వెల వెల బోయింది.అటు గ్రామపంచాయతీ స్థాయి నుండి ఇప్పటి మున్సిపల్ కార్యాలయం వరకు సేవలు అందించిన పాతపేట లోని మున్సిపల్ కార్యాలయం ప్రస్తుతం మూగబోయింది. ఈ కార్యాలయం లోనే ఎంతో మంది సర్పంచులుగా, వార్డు సభ్యులుగా, చైర్మన్లుగా, కౌన్సిలర్స్‌గా పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదిగిన వారున్నారు. ఈ కార్యాలయం చాలా కాలం క్రిందట నుండి ఎన్నో సేవలు అందించిన ప్రస్తుతం కొత్త మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేడంతో తన వద్దకు వచ్చే వారు పోయే వారు లేక బోసిపోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం ఎప్పుడూ కార్యాలయంలో పనిచేసే సిబ్బందితో అఫీసుకు వచ్చి పోయే ప్రజలతో కళకళలాడుతూ ఉండే కార్యాలయం నేడు గేట్లకు తాళం వేసి ఉండడం వల్ల తన వద్దకు ఎవరు రావడం లేదన్నట్లుగా వెల వెల బోయి రోడ్డు మీద తిరిగే వారినిమౌనంగా దీనంగా చూస్తూ ఉన్నట్లుగా చూస్తోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,ఉన్నతాధికారులు కల్పించుకొని ఇక్కడ ప్రజలకు అవసరమైన సేవలను అందించే కార్యాలయాలను ఏర్పాటు చేస్తేమళ్ళీపూర్వవైభవంవస్తుందని కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సు

విశాలాంధ్ర – నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ఈఎన్టి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మధుమణిచారిటబుల్ సొసైటీ సహకారంతో మధుమణి నర్సింగ్ హెూమ్, నంద్యాల ఐఎంఏ సంయుక్త నిర్వహణలో మధుమణి సమావేశ భవనంలో నంద్యాలలో రాష్ట్ర స్థాయి చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల రెండు రోజుల వైద్య వైజ్ఞానిక సదస్సు, శస్త్ర చికిత్సల ప్రత్యక్ష ప్రసార శిక్షణా కార్యశాల (వర్క్ షాప్) ప్రారంభమైంది. మధుమణి నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు మధుసూదనరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరగగా, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్, ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ శంకర్ మెడికెరి, రాష్ట్ర చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం అధ్యక్షుడు కుమార్ చౌదరి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. సదస్సు నిర్వాహక చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఈ శస్త్ర చికిత్సల కార్యశాల, సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజుల సదస్సులో ఆరు రాష్ట్రాల నుండి 200మంది చెవి, ముక్కు, గొంతు వైద్యులు ప్రతినిధులుగా పాల్గొంటున్నారని తెలిపారు..

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర – అవుకు : అవుకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి వీధిలో ఆదివారం ఉదయం మృతి చెందిన బారు వెంకటేశ్వర్లు కుటుంబానికి బలిజ సంఘం ఆర్థిక సహాయాన్ని అందించింది. సంఘము ఉపాధ్యక్షుడు ఆల్వా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మృతి చెందిన బారు వెంకటేశ్వర్లు ఇంటి వద్దకు వెళ్లి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి భార్యకు ఆర్థిక సహాయాన్ని అందించారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ బలిజ సోదరులకు ఇలాంటి సమస్య వచ్చినా ఆదుకోవడానికి సంఘం సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. సమస్యను సంఘానికి తెలియజేస్తే వారికి న్యాయం చేసే విధంగా బలిజ సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతెల రమణ, వేటూరి రమణ, జక్క మధు, మావిళ్ళ సుబ్బన్న, వేణుగోపాల్, గుర్రాల రామాంజనేయులు, గాజుల కృష్ణ కుమార్, నాగార్జున, సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, వార్డు సభ్యులు, బలిజ సంఘం కుమ్మరిదిడ్డి మిత్రులు పాల్గొన్నారు.

ఎస్టీ సాధనే లక్ష్యం

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకుల ఎస్టీ సాధనే లక్ష్యమని ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.పవన్ గోపాల్ అన్నారు. ఎంవిఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి కొండన్న ఆదేశాల మేరకు నంద్యాలలో నిర్వహిస్తున్న ర్యాలీ, మౌన దీక్షకు మండలం నుండి 50 మంది వాల్మీకులు ఆదివారం తరలి వెళ్లారు. పవన్ గోపాల్ మాట్లాడుతూ బోయల వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ఎంపీలు పార్లమెంటులో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కులవృత్తి వేటను వదులుకొని బోయలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. మండలంలోని ఆయా గ్రామా లకు చెందిన వాల్మిక నాయకులు మండల సుధాకర్, పెద్దయ్య, శేఖర్, వెంకటేష్,కంబగిరి, రమణ,మద్దిలేటి, గిరి, సంజీవ, నాగేంద్ర, రామానాయుడు తదితరులు తరలి వెళ్లారు.

నోట్ల రాజ్యాన్ని కులుద్దాం బహుజన రాజ్యాన్ని సాధిద్దాం

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : నోట్ల రాజ్యాన్ని కూలుద్దాం బహుజన రాజ్యాన్ని సాధిద్దామని బిఎస్పి నంద్యాల ఇంచార్జ్ గద్దల లాజర్ నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్.స్వాములు అన్నారు. ఆదివారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు అందుకు విరుద్ధంగా అగ్రకుల మన్వాద నాయకుల అక్రమ సంపాదనతో నేడు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేసిక సూత్రాలకు వ్యతిరేకంగా బహుజనులను మరింత వెనుకబడుతనానికి గురి చేస్తుందన్నారు. జూపాడు బంగ్లా మండల అధ్యక్షులుగా మద్దూరు రాజు , కన్వీనర్‌గా షేక్‌శాలి బాషా, ప్రధాన కార్యదర్శిగావెంకటస్వామి 15మంది కమిటీ మెంబర్లు ఎన్నుకున్నారు. తాలూకా నాయకులుపెద్దన్న,నాగన్న, జూపాడుబంగ్లా గ్రామ కన్వీనర్లు లోకేష్ ,చిన్న, విజయ్ పాల్గన్నారు.

25న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – డోన్ : జూలై 25 న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపిత విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ డోన్ సమితి ముఖ్య నాయకుల సమావేశం.. నక్కి రామన్న (సీపీ) భవన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ "రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాడు పాదయాత్ర లో అనేక మాయ మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాదన్నారు. నాడు నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని అనేక ప్రగల్భాలు పలికి చివరికి తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అనేక సభల్లో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి, పట్టించుకోవడం లేదని, దీంతో విద్యార్థులకు చదువులు చెప్పే పంతులు కరువయ్యారని అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ని తీసుకొచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, విలీనం కాబడిన 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని చెప్పి, నేడు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని అన్నారు. గతంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థుల కడుపులు నింపుతే, జగన్ మోహన్ రెడ్డి వచ్చాక విద్యార్థుల కడుపులు మాడుస్తున్నాడని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా, విద్యార్థులు స్వయంగా బయట కొనుక్కొని చదువుకునే పరిస్థితిని తెచ్చారని అన్నారు. విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికై జూలై 25న రాష్ట్రవ్యా ప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను నిర్వహిస్తున్నామని, ఈ బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దు, శివకేశవులు, బంగారప్ప, ధనుష్, శశిధర్‌రెడ్డి,శ్రీకాంత్, వర్మ పాల్గొన్నారు.

బేతంచెర్లరూరల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికార ంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారని నాడు పాదయాత్ర లో అనేక మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి హామీల అమలుకై ఊసే ఎత్తడం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాడని, నాడు నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని అనేక ప్రగల్భాలు పలికి చివరికి తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపా ధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారంలోకి రాగానే ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ను భర్తీ చేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ప్రదీప్,కార్తీక్‌విజయ్,చక్రి,చిన్న,మధన్,రాజవంశీ,శ్యామ్, పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ,విద్యార్థులు సహకరించి బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో సీపీఐ ఆఫీసు నందు ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్య లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని జగన్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని విద్యాదీవెన విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలలకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యా దీవెన విడుదల చేయాలని అలాగే సాంఘిక సంక్షేమ ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ , కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని మూడు నాలుగు ఐదు తరగతుల విలీన ప్రక్రియను నిలుపుదల చేయాలని ,జీవో నంబర్ 77 రద్దు చేయాలని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని, 9605 ఏకోపాధ్య పాఠశాలలో మెగా డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు మంజూరు చేయాలని డిగ్రీ విధానంలో మేజర్ ,మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని ప్రభుత్వ విశ్వవిద్యాల యం ఖాళీ ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని అరికటా లని తదితర డిమాండ్స్ సాధనకై జరుగుతున్న బందును జయప్రదం చేయాలని విద్యాసంస్థల యజమాన్యాలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు తాలూకా నాయకులు దినేష్, విజయ్,మహేష్,అంజి,అశోక్ పాల్గొన్నారు.

ప్యాపిలి : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్య కోసం పెద్ద పేట వేసిందని చెప్పుకోవడమే తప్ప ఆచరణలో లేదని విద్యార్థుల

సమస్యలు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇప్పటివరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐఎస్ఎపె మండల కార్యదర్శి శివ సూర్య, శివ కేశవులు అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ టి యు కార్యాలయంలో ఎస్ఎఫ్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నేల 25 న విద్య సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది, పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏవి కూడా అమలు చేయలేదని వారు విమర్శించారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించి హాస్టల్ చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ధరలు అనుకూలంగా విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచాలని, పెండింగ్లో ఉన్నటువంటి కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పెద్ద బంగారు అప్ప, శివ సూర్య, దుర్గ, వెంకీ, బని పాల్గొన్నారు.

మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసిన నిందితులను ఉరితీయాలి

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : మణిపూర్ రాష్ట్రంలో అత్యంత అటవిక చర్యకు పాల్పడినటువంటి దుండగులను తక్షణమే ఉరితీయాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ తాలూకా సమితి ఆధ్వర్యంలో గౌడ్ సెంటర్ నందు మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లకు నిరసనగా ఆందోళన, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు పోలీసులకు, సిపిఐనాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం సిపిఐ నాయకులను స్టేషన్ కు తరలించి వెంటనే విడుదల చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో పైనమ్ గ్రామం సమీపంలోని కొంతమంది అల్లరిమూకలు కుకి, నాగా తెగ కు చెందిన ఇద్దరు మహిళలను సభ్యసమాజం తలదించుకునే విధంగా నగ్నంగా రోడ్డుపై నడిపించుకుంటూ సమీపంలోని పొలాల్లో అత్యాచారం చేశారని ఈ ఘటన మే 4వ తేదీన జరిగినప్పటికీ దుండగులపై కేసు నమోదు చేయడానికి రెండు మాసాల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్కు రెండు కిలోమీటర్ల దూరంలో అల్లరి మూకలు ఇద్దరు మహిళలను ఆటకాయించి అత్యాచారం చేసినప్పటికీ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. సుప్రీంకోర్టు సుమోటోగా కేసు తీసుకున్నప్పటికి దుండగులను ఇంతవరకు కఠినంగా శిక్షించకుండా కాలయాపన చేస్తుందని, నిందితులను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పకుండా సుప్రీంకోర్టు తక్షణమే న్యాయవిచారణ జరిపి దుండగులను ఉరితీయాలని రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో ఈ సంఘటన ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని హింసను రెచ్చగొట్టడానికి మత సంఘర్షణలో మహిళలను ఒక పావుగా వాడుకోవడం దారుణమని ఇది మానవ హక్కుల ఉల్లంఘించడమేనని యావత్ దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు మహిళా సంఘాలు ఆందోళన చేసినప్పటికీ దుండగులను కఠినంగా శిక్షించకపోవడం ఎంతవరకు సమంజసమ న్నారు. సిపిఐ జిల్లాసహాయకార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, కే శ్రీనివాసులు, సిపిఐ తాలూకా నాయకులు ప్రసాదు ప్రతాప్, వెంకట శివుడు మహిళా సంఘం నాయకురాలు స్వాతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివా సులు, దినేష్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు, బిఎస్పి జిల్లా ఇన్చార్జి గద్దల లాజర్, బిఎస్పీ నందికొట్కూరు తాలూకా ఇంచార్జ్ ఎల్.స్వాములు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని కర్నూలు గుంటూరు రహదారి పై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఎస్పీ, సీపీఐ నాయకులు నరసింహ, మధు, రాజు, షల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

28న ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర – శిరివెళ్ల : రాయలసీమకు రావాల్సిన నీళ్ళు,నిధులు, నియామకాలలో సమాన వాటా కోసం, రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలపైప్రజలను చైతన్య పరుస్తూ రాయలసీమ ప్రాంత అభివృద్దే ఏకైక లక్ష్యముగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి తెలియ జేశారు ఆదివారం శిరివెళ్ల లోని శివాలయం సెంటర్ లో ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. యంవిరమణారెడ్డ మాట్లాడుతూ చలో ఢిల్లీకార్యక్రమమును విజయవంతం చేసి రాయలసీమ గళాన్ని కేంద్ర ప్రభుత్వంకు వినిపించేందుకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడం జరిగిబాధన్నారు.ఈ సమావేశంలో శిరివెళ్ల మాజీ జడ్ పిటీసి యామా గుర్రప్ప, రైతులు యు. దస్తగిరి,నామాల రామాంజనేయులు, శిరిమల్లె శేఖర్, చాకలి మద్దిలేటి, బాయికాటి చిన్న సంటెన్న, శిరిమల్లె రమణయ్య, మోహన్, ఆడవాల రాముడు, కామిని గురుస్వామి, ముడుమాల నరసింహులు తదితరులు పాల్గొని ఛలో ఢిల్లీ ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు.

రోటరీ ఆరోగ్య వేదిక సేవలు బేష్

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని రోటరీ ఆరోగ్య వేదిక వద్ద ఆదివారం జోష్ ఆళ్లగడ్డ.. హ్యాపీ సండే కార్యక్రమాలను రోటరీ ఆరోగ్య వేదిక వారు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ రోటరీ ఆరోగ్య వేదిక తరపున చేస్తున్న ఆరోగ్య ప్రచారం పట్ల వ్యవస్థాపకులు డాక్టర్ రాంగోపాల్ రెడ్డి చేస్తున్న కృషిని డాక్టర్ సుజాత అభినందించారు. తన్వి చేసిన జుంబా డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది.యోగ ప్రాణాయామము క్రీడల వల్ల మానసిక ఉల్లాసము వికాసం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. డైనమిక్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్ లాఫింగ్ థెరపీ వల్ల కలిగే ప్రయోజనాలను ఆరోగ్య వేదిక సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాదులో బిజినెస్ మేనేజ్మెంట్ విద్యను అభ్యసిస్తున్న తన్వి జుంబా డాన్స్ ప్రదర్శన అందర్నీ ఎంతో ఆకట్టుకుంది. జుంబా డాన్స్ ప్రాక్టీస్ వల్ల శరీరంలోని అన్ని భాగాలలో చైతన్యం కలిగి ఆరోగ్యం చేకూరుతుందని ఆరోగ్య నిపుణులు తెలియజేశారు.ముఖ్య అతిథి డాక్టర్ సుజాతను రోటరీ ఆరోగ్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి సభ్యులందరూ జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు.

దళిత ఎమ్మెల్యేని కించపరిస్తే సహించం

విశాలాంధ్ర – బనగానపల్లి : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేదం. సుబ్బ రాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ దళితుల ఎమ్మెల్యేగా వైసిపి పార్టీలో లో మంచి మెజారిటీ తో గెలిచి మంచి పేరు తెచుకుంటూ మంచిగా విధులు నెరవేర్చుకుంటూ పోతుంటే కొంత మంది వైసిపి పార్టీ లో ఉన్న వాళ్లే అదే నందికొట్కూరు గ్రామానికి చెందిన సిద్దార్థ్ రెడ్డి మార్కెట్ చైర్మన్ గా పని చేస్తూ దళితుల ఎమ్మెల్యేని దెబ్బ కొట్టనికి ఏ ప్రోగ్రాంకు అయిన గాని ఎమ్మెల్యేకు తెలియకుండా నిర్వహించడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దళిత ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని లేదంటే దళితుల ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సాహం

విశాలాంధ్ర – పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులోని ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశాన్ని సంఘం అధ్యక్షులు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నామని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలను అదే ప్రకారం ఈ సంవత్సరం ఆగస్టున 15 మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు 20,000 ,10,000 ,5,000అంది ఉంచాలని కమిటీ తీర్మానం చేసిందనీ అందుకు పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు సహకరించాలని పూర్వ విద్యార్థులు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆయన కోరారు కమిటీ తరపున ట్రస్టును ఏర్పాటు చేస్తున్నామని, ట్రస్ట్ తరపున నుండి నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పాఠశాల మైదానంలో సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు అందుకు పాఠశాల పూర్వ విద్యార్థులందరూ సహాయ సహకారాలు అందించాలంటే ఈ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్క పూర్వ విద్యార్థిని విద్యార్థులు సభ్యత్వం తీసుకొని వారి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు, ట్రస్ట్ కార్యదర్శి అచ్యుతరావు 40 వేలు ట్రస్ట్ కు జమైనట్లు తెలిపారు, ఈ సమావేశంలో కార్యదర్శి జయశంకర్ రెడ్ , సభ్యులు రమణారెడ్డి, దేవ భూషణం, ఇస్మాయిల్, రోషి రెడ్డి, రాంప్రసాద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణల పేరుతో పల్లెబడులకు మంగళం

విశాలాంధ్ర – నంద్యాల : సంస్కరణల పేరుతో ప్రభుత్వం పల్లె బడులకు మంగళం పాడుతుందని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ ఆరోపించారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్ అధ్యక్షతన జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు యల్.సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్య సంస్కరణలలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు 117ప్రకారం ఒక కిలోమీటర్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సమీపంలోని ఉన్నత పాఠశాలలో విలీనం చేసి, ఆసంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులను కేటాయించకపోవడతో తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు సంశయించడం, అదే సమయంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చి ఆ బడులను రద్దు చేయడం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడటం బాధాకరన్నారు. పదవీ విరమణ, స్వచ్ఛంద పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయకపోవడం కూడా ప్రభుత్వ పాఠశాల బలహీనానికి మరొక కారణమన్నారు. ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, లేకపోతే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉచిత విద్యకు దూరమతారనే విషయం ప్రజల వద్దకు తీసుకుపోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇగ్బాల్‌భాషా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలి, సీనియర్ నాయకులు వెంకట రామిరెడ్డి, ప్రసాదరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, సాంకేతిక కమిటెడ్ కన్వీనర్ నాగేంద్ర ,రిటైర్డ్ ఉపాధ్యాయులు జయప్రకాశ్, జిల్లా మైనారిటీ కన్వీనర్ నూరుల్లా, ఆర్థిక కార్యదర్శి శివప్రసాద్, అమీర్, ప్రసాదరావు, సుబ్బయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ దేవేంద్రరెడ్డి, వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యాంలో పెరుగుతున్న నీటిమట్టం

విశాలాంధ్ర - హొళగుంద : విజయనగరం జిల్లాలోని హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్ లో ఆదివారం నీటిమట్టం 21టిఎంసిలకు పెరిగింది తుంగభద్ర బోర్డు అధికారుల లెక్కల ప్రకారం తుంగభద్ర డ్యామ్ పైభాగంలో కురిసిన భారీ వర్షానికి డ్యాంలో 5456 7 క్యూ సెక్స్ లో వరద నీరు చేరుతుంది ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు సాగు త్రాగునీరు అందించే తుంగభద్ర డ్యామ్‌లో నీరు వచ్చి చేరడంతో ఆయకట్టు రైతులు ఆనందంతో ఉన్నారు డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే రెండు కార్ల పంటకు ఇబ్బంది ఉండదని ఆయకట్టు రైతులు తెలిపారు డ్యాంలో నీటి ప్రవాహం పెరగడం వల్ల ఆయకట్టు రైతులు బోరు బావులు కింద వరి నారు మొదలు వేసుకోవడానికి సిద్ధమయ్యారు గత సంవత్సరం డ్యామ్ లో నీటి మట్టం భారీ స్థాయిలో పెరిగి ఇంట్లో కూడా భారీ స్థాయిలో వచ్చి చేరింది అయితే ఈ సంవత్సరం నీటి ప్రవాహం ఇప్పుడు ఇప్పుడే పెరగడం వల్ల రైతుల ముఖాల్లో ఆనందం వెల్లవేరిసింది మండలంలో కురుస్తున్న వర్షానికి రైతులు పత్తి మిరప వేరుశనగ తదితర పంటలు వేసుకోవడానికి సిద్ధమయ్యారు వర్షానికి గ్రామాల రోడ్లన్నీ చిత్తడిగా మారాయి మండలంలో అధిక వర్షాలు కురిస్తే కుంటలు వాగులు వంకలు నిండుగా ప్రవహిస్తే సాగు త్రాగునీరు ఇబ్బంది తప్పుతుందని రైతులు పేర్కొన్నారు. వర్షం కోసం రోజు ఆకాశం వైపు కన్నెత్తి చూస్తున్న రైతన్నలకు వర్షం వస్తుండడంతో హర్షం వ్యక్తం చేశారు మిరప పత్తి వేరుశనగ తదితర పంట విత్తనాలకొనుగోలు కోసం రైతులు రసాయనిక ఎరువుల అంగళ్ళ వద్ద అధిక సంఖ్యలో గుమిగుడారు. రైతులు విత్తనాల కోసం ఆదోని ఆలూరు, బళ్ళారి, సిరుగుప్ప ప్రాంతాలకు తరలి వెళ్లారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుద్దాం

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : దేశ్‌కి,బచావో సేవ్ ఇండియా అనే నిదానంతో కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు 9న మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివారం కర్నూలు జిల్లా కార్మిక సంఘాల సదస్సు స్థానిక ఎస్టియు భవన్‌లో ఏఐటీయూసీ,సిఐటియు,ఐఎన్‌టియుసి,ఐఎఫ్టియు,ఏఐయుటియుసిఐ, ఎఫ్టియుజరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటి యు జిల్లా నాయకురాలు పి.నిర్మలమ్మ, బతకన్న ఏఐయుటియుసి జిల్లా కార్యదర్శి ఎంనాగన్న,ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, సురేష్ నాయక్ లు హాజరై ప్రసంగించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ కార్మిక హక్కుల కాలరాసినటువంటి బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్ని కల్లోగద్దదించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థ లు రైల్వేలు, విమానాశ్రయాలు ఓడరేవులు ఎల్ఐసి చివరికి అంతరిక్ష పరిశోధన సంస్థలను కూడా, ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారు. అలాగే మతం పేరు తో మారణ హోమంసృష్టిస్తున్నారని వారు విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ మాట్లాడుతూ పనిచేస్తున్నటువంటిఆశ,అంగన్వాడి,మధ్యాహ్న భోజనం,108, 104 స్కీం వర్కర్లను గౌరవ వేతనం పేరుతో వాళ్ళ శ్రమను దోచు కుంటున్నారని వారిని గుర్తించి కార్మిక చట్టాల అమలు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.ఐఎన్‌టిసి జిల్లా అధ్యక్షులు బతుకమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళల పైన గిరిజన పైనచేస్తుంటే చూస్తూ ఊరుకున్నాడు సాధించుకున్న 44కార్మిక చట్టాలని నాలుగు కోళ్లుగా విభజించికార్మిక హక్కుల కాలరాస్తున్నారని విమర్శించారు.ఏఐయుటియుసి జిల్లా అధ్య క్షుడు కార్యదర్శి ఎం.నాగన్న మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాతఉద్యోగాలు ఇవ్వలేదని రెగ్యులర్ చేస్తామని తొమ్మిది సంవత్సరాల అయిన ప్పటికీ దాని నెరవేర్చలేదని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అసంఘాతరంగా ఆటో అంగన్వాడి హమాలి వ్యవసాయ కార్మికులు వన నిర్మాణ కార్మికులు చేనేత కార్మికులకు సామాజిక భద్రత సంక్షేమ చట్టం అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. సురేష్ నాయక్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి చెల్లించా లని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుకె. అజయ్‌బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు అధ్యక్షత వహించగా నాయకులు వి జిల్లా డిప్యూటీ సెక్రె టరీ ఎన్.కృష్ణయ్య వెంకటేష్ ఎన్ మనోహర్ మాణిక్యం ఏఐటీయూసీ నాయకులు రాజు, రామాంజనేయులు ఎం.రంగన్న నెట్టికంటి ఆర్ కృష్ణారెడ్డి సిఐటియు నగర నాయకులు విజయ్ కుమార్ సాయిబాబా ఐఎఫ్టి నాయకులు వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.



హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపాలి

విశాలాంధ్ర - పత్తికొండ : హంద్రీనీవా ద్వారా 106 చెరువులకు నీళ్లు నింపాలని, పిల్ల కాలువల నిర్మాణం, స్థిరీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కన్యకా పరమేశ్వర కళ్యాణ మండపంలో అఖిలపక్ష పార్టీల సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ, సిపిఎం, తెదేపా, కాంగ్రెస్, లోక్ సత్తా పార్టీ ల ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ రైతు సంఘం విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనందాచారి లు మాట్లాడుతూ రాయలసీమకు కృష్ణా జలాలు మళ్ళించాలని, హంద్రీనీవా ప్రాజెక్టు సాధనకై కమ్యూనిస్టు పార్టీల నేతృత్వంలో అనేక పోరాటాలు చేపట్టిన ఫలితంగానే నేడు పందికోన, కొత్తపల్లి రిజర్వాయర్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 365ను తక్షణమే రద్దు చేయాలని, పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులు, కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తి కొంకు 168 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు లను పూర్తి చేయాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులకు నీళ్లు నింపి, పిల్ల కాలువల నిర్మాణం, స్థిరీకరణ పనులను పూర్తి చేసేందుకు పార్టీలకతీతంగా గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యవంతం చేసే విధంగా భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలను చేపడుదామని పిలుపునిచ్చారు. పత్తికొండ, మద్దికేర, సిపిఐ మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, నాగరాజు, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపాల్, అశోక్ కుమార్, ఆలం కొండ నబి, ప్రమోద్ కుమార్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, సిపిఎం నాయకులు దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జున, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు గురుదాస్, తిమ్మయ్య, కారన్న, పెద్ద ఈరన్న, పెద్దయ్య, వెంకట రామ వర్మ, నాగిరెడ్డి, లక్ష్మీ నరసయ్య, సిపిఎం నాయకులు సిద్దయ్య గౌడ్, శ్రీరాములు, తదితరలు ఉన్నారు.

నగర అభివృద్ధి ఎస్వి కుటుంబంతోనే సాధ్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సమాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి సతీమణి ఎస్వి విజయమనోహరి కేడిసిసి బ్యాంకు చైర్ పర్సన్‌గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం కర్నూలు నగరంలో ఎస్వీ స్వగృహంలో జాతీయ మత్స్యకారుల సంఘం నగర అధ్యక్షులు గ్యాస్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మత్స్యకారులు ఆమెకు పూలబోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్యాస్ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు నగర అభివృద్ధి ఎస్వి కుటుంబంతోనే సాధ్యమన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎస్వి కుటుంబనికి దక్కుతుందన్నరు. కేడిసిసి బ్యాంకు రుణాలు ఇచ్చి జిల్లాలోని మత్స్యసహకార సంఘాలను ఆదుకోవాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త రాగిణి, కార్యదర్శి కమలమ్మలు పాల్గొన్నారు.

చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడి చిత్తడి



విశాలాంధ్రం - హొళగుంద : హొళగుంద మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలం లోని ఏ గ్రామంలోని వీధులు చూసిన చిత్తడిగా చిత్తడిగా మారుతున్నాయని ప్రజలు ఆరోపించారు. రోడ్లు బురద గుంటగా చిత్తడిగా ఉండడంతో రాకపోకలకు కష్టంగా ఉన్నదని ప్రజలు వాపోయారు. స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకుఉన్న రోడ్డు చిత్తడిగా ఉన్నదని వాహనాలు నడపాలన్న కష్టంగా ఉన్నదని ప్రజలు పేర్కొన్నారు. రోడ్డు మధ్యలో పోతురాజు కాళ్లకు గాయాలు పరుస్తున్నాయని ప్రజలు పేర్కొన్నారు. చిత్తడి ఉన్న రోడ్లమీద నడిచి కిందపడిన సంఘటన కూడా ఉన్నాయని విద్యావంత యువకులు తెలిపారు. దయ ఈ బీసీ బీసీ అయోధ్య నగర్ ఎస్సీ కాలనీ తదితర కాలనీలో సిసి రోడ్లు లేక వర్షం నీరు రోడ్డుపై నిలబడి దుర్గంధంగా మారాయని ప్రజలు పేర్కొన్నారు. వర్షానికి రోడ్లు బురద గుంటలుగా చిత్తడిగా ఉండడం వల్ల అంటురోగాలు వస్తాయని ప్రజలు ఆరోపించారు. సిమెంట్ రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలంటూ అధికారులకు ఎన్నోసార్లు విన్న విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సిమెంటు రోడ్డు నిర్మించాలంటూ శాంతరాజు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ వేయాలని అలాగే స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

25న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్,టిఎన్ఎస్ఎఫ్,ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్‌ఏ ఆధ్వర్యంలో ఈ నెల 25న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని నగర అధ్యక్ష, కార్య దర్శులు ఎం.బాబయ్య,ఎం.బీసన్నలు తెలిపారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ నగర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని అన్నారు.రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసి,విద్యార్థులకు నాణ్యమైన చదువును బోధించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే ప్రతి ఏడాదికి మెగా డిఎస్సి విడుదల చేస్తామని సభలు, సమావేశాల్లో అనేక ప్రగల్భాలు పలికి,తీరా అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో యూనివర్సిటీలను నెలకొల్పారని, వాటికి నిధులు, ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేస్తామని చేతులెత్తేశారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో దాదాపు రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,వాటికి నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు.జీవో నెంబర్ 117 తీసుకొచ్చి, ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేస్తున్నారని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజులు ఇష్టానుసారంగా నిర్ణయించు కొని,యజమానాౡలు విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్నారన్నారు. వసతి గృహాల్లో వార్డెన్, కుక్,కమాటి,వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ ఛార్జీలు సరిపోవడం లేదని, నాణ్యమైన ఆహారం అందడం లేదని అన్నారు. వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కరువై, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంటి,నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణ,నాయకులు చిన్న,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : రాష్ట్రంలోని విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 25న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామిలు విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు.నాడు పాదయాత్ర లో అనేక మాయ మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాడని అన్నారు.నాడు-నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని అనేక ప్రగల్భాలు పలికి చివరికి తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.అధికారంలోకి రాకముందు ప్రతిఏటా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి,అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదని, దీంతో విద్యార్థులకు చదువులు చెప్పే పంతులు కరువయ్యారని అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117ను తీసుకొచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, విలీనం కాబడిన 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడి అరికట్టి,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని చెప్పి,నేడు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని దుయ్యబట్టారు.జీవో నెంబర్ 77తీసుకొచ్చి, విద్యార్థుల యొక్క ఉన్నత విద్యకు ఇబ్బంది కలగజేస్తున్నారని పేర్కొన్నారు.డిగ్రీ విద్యను 3ఏళ్ళ నుంచి నాలుగు సంవత్సరాలకు పెంచారన్నారు.విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై జూలై 25న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరంజనేయులు, మునిస్వామి,సిద్దు,సుధాకర్, హరి,మోహన్,సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

గోనెగండ్ల : గోనెగండ్లలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, టీఎన్ ఎస్ఎఫ్, డిఎస్ఎఫ్ఆర్‌విఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని విద్యార్థి సంఘాల నాయకులు మునిస్వామీ, బొగ్గు రమేష్, ప్రతాప్,చిన్న, మనోహర్, ఆదివారం తెలిపారు. అధికారంలోకి రాక ముందు జగనోమ్హన్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వవిద్యాలయలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 25వ తేదీన జరుగుతున్న బంద్ ను జయప్రదం చేయాలని విద్యా సంస్థ యాజమాన్యాలకు , తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు జిలాని, కృష్ణ, షేక్షావలి , మహమ్మద్,తదితరులు పాల్గొన్నారు

గూడూరు : రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాపిత విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి లు పిలుపునిచ్చారు.ఆదివారం గూడూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాడు పాదయాత్రలో అనేక మాయ మాటలు చెప్పి, గద్దెనె క్కిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాడని అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ని తీసుకొచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, విలీనం కాబడిన 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడి అరికట్టి,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని చెప్పి,నేడు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలఫీజుల దోపిడీకి సహకరిసున్నారని అన్నారు. వీటితోపాటు విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కా రానికై జూలై 25న రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను నిర్వహిస్తున్నామని, ఈ బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్,కిరణ్, యూసుఫ్, ఏసేపు, దావీదు,మునిస్వామి, అరవింద్,హరికృష్ణ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించడాన్ని ఖండిస్తూ ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని,మణిపూర్ మారణ హోమాన్ని ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మౌనం విడాలని, మహిళలపై అమానుషకాండ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేయడం జరిగిందిని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి యు.ఈరమ్మ, పద్మావతి తెలిపారు.మాట్లాడుతూ మణిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించిన ఘటనతో దేశం యావత్తు రగిలిపోయిందని పైగా వారిలో ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడడం చాలా సిగ్గుచేటు అని ఆమెను కాపాడేందుకు వెళ్లిన ఆమె కుటుంబ సభ్యులు ఇద్దరినీ హత్య చేయడం జరిగిందని వారు తెలిపారు. సంఘటన జరిగిన రెండు వారల్లోపే బాధిత కుటుంబాలు అత్యంత ధైర్య సాహసాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటే ఈ ఘాతకానికి పాల్పడిన నేరస్తులకు రక్షణ కల్పించడానికి మణిపూర్ లోని బిజెపి ప్రభుత్వం ప్రత్యక్షంగా సహాయపడుతుందని వారు తెలిపారు. రెండున్నర మాసాలుగా రాష్ట్రం మండుతుంది అయినా ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి అగ్రనాయకత్వం సమర్థిస్తూ వస్తుందని నెలల తరబడి మౌనం పాటిస్తూ వచ్చిన ప్రధానని చిట్టచి వరకు చేసిన ప్రకటన జరిగిన సంఘటనను మణిపూర్లో సుదీర్ఘంగా చెలరేగుతున్న హింసకాండను పైగా ముఖ్యమంత్రి పక్షపాత పాత్రను చాలా చిన్నది చేసేలా ఉందని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం జవాబుదారితనం అనే సూత్రాన్ని తుదికంటా సమాధి చేసిందని వారు తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్ లో తిరుగుతున్న హింసకాండను 160 మందికి పైగా మరణించడం జరిగిన ఆ హింసకాండము అదుపు చేయలేని మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణం బర్తరాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూరు శాంతిని నెలకొల్పాలని వారి డిమాండ్ చేశారు.మహిళా సమాఖ్య కార్యకర్తలు నాగవేణి, ఉరుకుందమ్మ,లక్ష్మీ,ఈరమ్మ,సరోజ,కృష్ణమ్మ, ఎల్లమ్మ, సావిత్రి,పునమ్మ, రంగవేణి,సిపిఐ నాయకులురంగన్న,భాస్కర్‌యాదవ్, సమీవుల్లా,విజయేంద్ర,రాజీవ్,మల్లికార్జునగౌడ్,సుంకన్న,ఖాదర్,షఫీ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కౌన్సిలింగ్పై ప్రభుత్వం జాప్యం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లో పాలిసెట్ రాసి ర్యాంకు వచ్చిన విద్యార్థులు కౌన్సిలింగ్ కోసం ఎదురుచూస్తూ అయోమయంలో ఉన్నారని, ప్రభుత్వం పాలిటెక్నిక్ కౌన్సిలింగ్పై ఉన్న జాప్యాన్ని తొలగించి తక్షణమే కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదివారం ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానంలో ఆర్పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ నిర్వహించకపోవడంతో ఇంటర్మీడియట్ చదవాల, పాలిటెక్నిక్ చదవాల అన్న సందేహం విద్యార్థుల్లో, తల్లిదండ్రులలో నెలకొంది అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సీట్లలో 45% మించలకుండా విద్యార్థులు చేరుతున్నారంటే ప్రభుత్వ తీరు ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు న్నారు. మైనార్టీ కళాశాలలో కన్వీనర్ కోట 50శాతం ఉండగా దాన్ని 70 శాతానికి పెంచే ప్రతిపాదన ప్రభుత్వం ఆధీనంలో ఉందని తెలియజేశారు. పాలిటెక్నిక్ చదవాలన్న ఉత్సాహంతో విద్యార్థులకు న్యాయం చేసే దిశలో ప్రభు త్వం అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు, షాహిద్,ఆఫ్రిది,అర్జున్,వంశీ,వీరంజి,అశోక్,హరికృష్ణ ఉన్నారు.

చుక్కల్లో ఉల్లి నారు

-ఒక్కసారిగా పెరిగిన ధర"ముడి ధర రూ.4500

విశాలాంధ్ర - గోనెగండ్ల : ఉల్లినారు ధర ఆకాశాన్ని అంటింది నిన్న మెన్న టి వరకు ఉల్లి నారు వైపు రైతులు కన్నెత్తి చూడలేదు.వర్షాలు అడపాదడపా కురవడం మెదలు కావడంతో ఉల్లి సాగు ప్రయత్నాలు మొదలయ్యాయి. దీంతో ఉల్లి నారు సాగుచేసిన రైతులు అమాంతంగా నారు రేటు పెంచేశారు.ఒక ఎకరంలో 180 బెడ్ 200 వరకు ఉల్లి నార బెడ్లు సాగు చేస్తారు.ఒక బెడ్(మడి)ధర రూ.4500 పలుకుతోంది.ఒక ఎకరం లో ఉల్లి సాగు చేసేందుకు 6నుంచి8బెడ్లు అవసరం ఎకరాలో నాటే ఉల్లి నారుకు రూ 70వేలు ఖర్చు అవుతుంది.మండలంలో దాదాపు 50ఎకరాల్లో మాత్రమే ఉల్లి నారు సాగు చేశారు.ఉల్లి నారు సాగు చేసిన రైతులకు కనక వర్షమే అన్న చర్చ గ్రామాల్లో జరుగుతుంది.

స్టాంటన్‌పురం సీపీఐ నూతన శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని స్టాంటాన్ పురం సీపీఐ పార్టీ నూతన శాఖను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు పార్టీ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్, శ్రీనివాసరావులు తెలిపారు. స్టాంటన్ పురంలో 40మంది సీపీఐలో చేరినట్లు వారు తెలిపారు. నగర కార్యవర్గ సభ్యులు బీసన్న, నాగరాజు, కౌన్సిల్ సభ్యులు బాబయ్య, రామచంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 100సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో,బ్యాంకులు జాతీయకరణ, భూసంస్కరణల చట్టం అమలులో కీలక పాత్ర పోషించిందన్నారు. భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా,సమ సమాజ స్థాపన ధ్యేయంగా సీపీఐ పనిచేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో పాలకులు పేదల కోసం కాకుండా కొంతమంది గుప్త పెట్టుబడి దారులు ఆదానీ అంబానీలకు మాత్రమే ఈ దేశ సంపదని దోచిపెడుతున్నారని విమర్శించారు. పేదలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. సామాన్య ప్రజలు ఉప్పు పప్పు కూరగాయలు కొని తినే పరిస్థితుల్లో లేరన్నారు. ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం చాలా దారుణమని, కర్నూలు నగరంలో ఉన్నటు వంటి పేదలకు అందని ద్రాక్ష పండులా సొంత ఇంటి కలమారిందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ చేసే పోరాటాలలో పేద ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. శాఖ కార్యదర్శిగా ఎం రాజేష్, సహాయ కార్యదర్శిగా అనిత, కమిటీ మెంబర్స్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వానొస్తే వంకనే

విశాలాంధ్ర-దేవనకొండ : గ్రామనడ్డిబోడ్డున డ్రైనేజి అస్తవ్యస్తంగా మారడంతో స్థానిక సంతమార్కెట్ రోడ్డు వానొస్తే వంకలా ప్రవహిస్తుంది.నిత్యం రద్దీ ఏరియా రెండు ప్రైవేట్ పాఠశాలలకు వందలాది విద్యార్థులు వెళ్తూంటారు. మసీదు వద్ద వెళ్లే మురుగు డ్రైనేజి సక్రమంగా లేకపోవడంతో సమస్య నెలకొంది.రోడ్డుపై బురద,మురుగు పెరుకుపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజి పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలంటున్నారు.

అప్పులేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - చిప్పగిరి : అప్పులు లేని రాష్ట్రముగా తీర్చిదిద్దడమే జనసేన పార్టీ సిద్ధాంతమని ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్లు వెంకప్ప అన్నారు అన్నారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిదిలోని నంచర్ల గ్రామం నందు ఆయన పర్యటించారు. ఆలూరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్లు వెంకప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో బలమైన పారిశ్రామిక విధానం, విశాఖపట్నం విజయవాడ నగరాలను హైటెక్ నగరాలుగా తీర్చిదిద్దడం, ఆంధ్రప్రదేశ్ ను రాజధానిగా మారుస్తామని, కర్నూలు జిల్లాకు దామోదర సంజీవయ్య కర్నూలు జిల్లాగా నామకరణ చేస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, యువత పారిశ్రా మికవేత్తలుగా ఉపాధి కల్పించేలా మారెందుకు 10లక్షలతో ఆర్థిక తోడ్పాటు, లాభ సాటిగా వ్యవసాయ పంట కాలువల నిర్మాణం ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు ఏర్పాటు జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగాల భర్తీ ప్రైవేట్ రంగంలో ఐదు లక్షల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామన్నారు. ముఖ్యముగా అతివల చదువు... అవనికి వెలుగు అనే నినాదంతో ఆడబిడ్డల చదువులను మధ్యలోనే ఆపి వేయకండి. ఆలూరు నియోజకవర్గం ఆడబిడ్డలు మీకు పైచదువులు చదవాలని ఉంటే 9133632609 నెంబర్ను సంప్రదిం చాలని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వంచేటి దేవేంద్ర, శివ,దేవనబండరాజు,షేక్షా,నరేష్,రాజు పాల్గొన్నారు.

వెండి, నగదు దొంగతనం

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక రెండవ వార్డ్ లోని నాగన్న కట్ట వద్ద నివాసముంటున్న జయతీర్థులు స్వామి ఇంటిలో 50 వేల నగదు, రెండున్నర కిలోల వెండిని దొంగిలించినట్లు బాధితుడు పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఈనెల 14వ తేదీ కుటుంబంతో కలిసి బెంగళూరుకు వెళ్లడం జరిగిందని, తిరుగు ప్రయాణంలో ఆదివారం ఉదయం ఇంటికి రావాడంతో ఇంటి తాళాలు, గేటు తాళాలు, బీరువా ను దొంగలు పగలగొట్టినట్లు గ్రహించి వెంటనే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. బీరువాలో ఉన్న బట్టలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయని,అదేవిధంగాపై అంతస్తులో ఉన్న రెండు బీరువాలను సైతం పగలగొట్టినట్లు తెలిపాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక అక్రమ మద్యం రవాణాపై గట్టిగా ఉంచడం జరిగిందని పెద్ద తుమ్మలమ ఎస్ఐ పీరయ్య తెలిపారు. ఆదివారం పెద్దతుంబలం గ్రామంలో సాంబయ్య కట్ట వద్ద గవిగట్టు విలేజ్‌కి చెందిన ఉప్పర మహాదే వప్ప టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై 90ఎంఎల్ టెట్రా రెండు బాక్సు అక్రమంగా తరలిస్తుండడంతో రాబడిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి అక్రమ కర్ణాటక మద్యాన్ని స్వాధీనంచేసుకుని,ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి,నిందితున్నిరిమాండ్కు పంపుతున్నట్లు ఎస్సై వీరయ్య తెలిపారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.